

బీఆర్ఎస్‌లో చేరిన ధన్నసరి గ్రామ కాంగ్రెస్ వార్డు సభ్యులకు పార్టీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్




# సీఎం కేసీఆర్ పాలనలో ఇంటింటికీ సంక్షేమం

- ఐటీ కంపెనీల స్థాపనతో యువతకు ఉద్యోగాలు
- దళితబంధుతో దళితుల జీవితాల్లో వెలుగులు
- పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..
- మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- బీటీ రోడ్ల పనులు ప్రారంభం

కేసముద్రం, అక్టోబర్ 8 : సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని ధన్నసరి నుంచి బేరువాడకు రూ.1.50 కోట్లతో బీటీ రోడ్డు, ధన్నసరి నుంచి చెరువుముందు తండాకు రూ.1.50 కోట్లతో బీటీ రోడ్డు, తాళ్లపూసపల్లి నుంచి పెద్ద మోరి తండా వరకు రూ.3 కోట్లతో బీటీ రోడ్డు, తాళ్లపూసపల్లి నుంచి రాజ్యాతండా వరకు రూ.2 కోట్లతో బీటీరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ధన్నసరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 25 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అధికారంలో వచ్చిన వెంటనే మిషన్ కాకతీయ పథకంతో చెరువులను బలోపేతం చేసినట్లు తెలిపారు. గోదావరి నదిపై కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్రంలోని ప్రతి చెరువునూ నింపి రైతులకు పుష్కలంగా సాగునీళ్లు ఇస్తున్నట్లు చెప్పారు. బోర్లు, బావుల్లో నీరు సమృద్ధిగా లభించి రైతులు ఏడాదికి రెండు, మూడు పంటలు పండించి ఆర్థికంగా బలోపేతమవుతున్నారని అన్నారు. కల్యాణలక్ష్మి పథకం ద్వారా అందిస్తున్న రూ.1,00,116 పేదింటి ఆడబిడ్డల కుటుంబాలకు అండగా ఉంటున్నాయన్నారు. యాదవులకు గొర్రెలు, ముదిరాజ్‌కు చేపలు పంపిణీ చేస్తూ ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. కులవృత్తులకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు బీసీలకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. సొంత జాగ ఉండి ఇల్లు నిర్మించుకునే పేదలకు గృహలక్ష్మీ పథకం ద్వారా రూ.3లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు స్థలాలు అందిస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. దళితబంధు పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పోడు రైతులకు పట్టాలు అందించామని తెలిపారు. 3 గంటలు కరెంటు చాలన్న కాంగ్రెస్ కావాలో.. 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న బీఆర్ఎస్ కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. అని చెబుతున్న కాంగ్రెస్ నాయకులు 46 ఏండ్లు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్మడంతో నిరుద్యోగ సమస్య పెరుగుతున్నదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వ విఫలమైందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోవడానికి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, రాష్ట్ర నాయకులు నీలం దుర్గేశ్, రావుల రవిచందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, సర్పంచ్‌లు కొండ్రెడ్డి శ్రీవాణి, వైస్ ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు, ఊకంటి యాకూబ్‌రెడ్డి, కముటం శ్రీనివాస్, వేం సంపత్‌రెడ్డి, హుస్సేన్‌నాయక్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

మండలంలోని ధన్నసరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేకమంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో వార్డు సభ్యులు సైద ఉపేంద్ర, సిరికొండ ఉప్పమ్మ, గ్రామ యూత్ అధ్యక్షుడు కొండ శ్రీనివాస్‌తో పాటు మరో 25 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సత్యనారాయణరావు, సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి, మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, సింగిల్ విండో డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

